News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :3 | ఖమ్మం | శుక్రవారం ఫిబ్రవరి 21, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హిమాలయాలకు వెళ్తున్నారా.. ఏంటీ?

పవన్‌కల్యాణ్‌తో ప్రధాని సరదా సంభాషణ


వివరాలు 2లో..



## భారత్‌లో ఎవరినో గెలిపించడానికి

## రూ.182 కోట్లు

- ఓటింగ్ పెంచడానికి బైడెన్ సాయం
- అందుకే ఆ నిధులను రద్దు చేశాం: ట్రంప్



భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆరోపించారు.

వివరాలు 2లో..



## జగన్ దోస్తానా కోసం

# కృష్ణా నీళ్లు తాకట్టు

**బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువగా జలదోపిడీ**

- డిండి, ఎస్సెల్బీసీ ప్రాజెక్టులను పండబెట్టిండ్రు
- అందరి జీవితాలు తాకట్టు పెట్టి కాళేశ్వరం కట్టిండ్రు
- ఇప్పుడు మేడిగడ్డ ఒక్క పిల్లరే కుంగిందంటున్రు
- **కాళేశ్వరంతో ఒక్క ఎకరా కూడా తడవలేదు**
- కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ బురద చల్లుతానంటే కుదురదు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 20 నెలల తర్వాత ఎస్ఎల్బీసీ టన్నెల్ ఎట్లుంటదో చూపిస్తం

వివరాలు 2లో..

## గండ్ర వెంకటరమణా రెడ్డే ఈ హత్య చేయించిండు

- రాజలింగమూర్తి హత్యను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలె
- కేసు విచారణను సీబీసీఐడీ కి అప్పగించాలె
- కేసీఆర్ తో కిరాయి హత్యలు చేయించడం తప్ప ఇంకా ఏం కాదు
- పదేండ్లు దోచుకొని ఇప్పుడు హత్యలకు దిగుతుండ్రా
- వామన్ రావు దంపతులను చంపినోళ్లకే మీరు టికెట్ ఇవ్వలే
- గండ్ర వెంకటరమణారెడ్డే హత్య చేయించిండు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్



బీఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించిన రాజలింగమూర్తిని దారుణంగా హత్య చేశారని, ఈ హత్య వెనుక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హస్తం ఉందని, ఆయనే కిరాయి గూండాలతో మర్డర్ చేయించారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫ్యామిలీ అక్రమాలను బయటపెడితే చంపేస్తారా..? అని ప్రశ్నించారు. పదేండ్లు దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు హత్యా రాజకీయాలు ప్రారంభించిందని అన్నారు. రాజలింగ మూర్తి హత్య కేసును సీబీసీఐడీ విచారణకు అప్పగించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు సత్వరమే శిక్ష పడేలా చూడాలని అన్నారు. తెలంగాణలో హత్యా రాజకీయాలకు తావు లేదని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ కు దోషిగా శిక్ష పడుతుందని కేసీఆర్, కలెక్టర్ పై హత్యా యత్నానికి పాల్పడింది బీఆర్ఎస్ కు చెందిన సురేశ్ అని అన్నారు. ఆయనపై రౌడీ షీట్ ఉందని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగకుండా ఉండటమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్ అంటున్నారని, హత్యలు రాజకీయాలే మీ గ్రాఫా..? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు.

వివరాలు 2లో..

జలవనరులు, రోడ్లు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు మేం వ్యతిరేకం కాదు. అయితే ఏ ప్రక్రియ అయినా చట్టబద్ధంగా ఉండాలనే చెబుతున్నాం. అక్రమ నిర్మాణమైనా కూల్చివేతకు చట్టప్రకారం చర్యలు చేపట్టాల్సిందే. రాత్రికి రాత్రే నగరాన్ని ఏమీ మార్చలేరు. సెలవు రోజుల్లో కూడా కూల్చివేతలు చేపడుతూ భయాందోళనలకు గురిచేస్తున్నారు. జీవో 99ను చదవండి. దాని ప్రకారమే విధులు నిర్వహించాలి. పరిధి దాటి వ్యవహరిస్తే హైడ్రాను మూసివేయాల్సి ఉంటుంది -హైకోర్టు

## ఇలాగైతే హైడ్రాను మూసేస్తాం

- స్థలాల హక్కులను తేల్చే అధికారం మీకెక్కడిది?
- రాత్రికి రాత్రే నగరాన్ని మార్చేయలేరు..
- సెలవు రోజుల్లో కూల్చివేతలతో భయాందోళనలు
- ఎన్నిసార్లు చెప్పినా మారరా?
- హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- హైడ్రా ఇన్‌స్పెక్టర్ నిలదీత



నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంలో హైడ్రా అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జీవో 99కు విరుద్ధంగా వెళ్తే.. ఆ జీవోను రద్దు చేసి హైడ్రాను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. హైడ్రాను అడ్డుపెట్టుకుని కొంతమంది వ్యక్తిగత కక్షలతో ఆరోపణలు చేస్తున్నారని, వాటి ఆధారంగా కూల్చివేతలు చేపట్టడం సరికాదంది. కేవలం పత్రాలను చూసి హక్కులను ఎలా తేలుస్తారని, హక్కులను నిర్ణయించే అధికారం ఆ సంస్థకు ఎక్కడుందని నిలదీసింది. నోటీసులు జారీ చేసి.. వివరణ ఇచ్చేందుకు తగిన గడువు ఇచ్చి.. చట్టప్రకారం కూల్చివేతలు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా తీరు మారదా అని ప్రశ్నించింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో తన స్థలానికి సంబంధించి సమర్పించిన వివరాలను పరిశీలించకుండా షెడ్‌ను కూల్చివేశారని పేర్కొంటూ హైకోర్టులో ఎ.ప్రవీణ్

వివరాలు 2లో..

## రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత ఆరోగ్యబీమా?

- 6 గంటల్లో చికిత్సకు అనుమతి.. వేగంగా చెల్లింపులు!
- ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల విలువైన వైద్య సేవలు
- సిద్ధమైన ప్రతిపాదనలు



రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపచేసేలా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటిపై త్వరలో ఉన్నతస్థాయిలో జరిగే సమీక్ష సమావేశంలో చర్చించి అధికారిక నిర్ణయాన్ని తీసుకోనున్నారు. ఇందుకు అనుగుణంగా ఉమ్మడి శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు ఒక యూనిట్, గుంటూరు నుంచి రాయలసీమ జిల్లాల వరకు మరో యూనిట్‌గా గుర్తించి, టెండరు పిలువబోతున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద ఏడాదికి రూ.25 లక్షల విలువైన చికిత్సలను ఉచితంగా

వివరాలు 2లో..

## ఏపీని జగన్ అప్పులకుప్పగా మార్చడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి



- మూడు పార్టీలు సమన్వయంతో కలిసి ముందుకు సాగుతున్నాయన్న పవన్ కల్యాణ్
- వెన్ను నొప్పి కారణంగా కొన్ని సమావేశాలకు హాజరు కాలేదన్న డిప్యూటీ సీఎం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామన్న పవన్ కల్యాణ్

వివరాలు 2లో..

## రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసింది..

### అలా మాత్రమే ఆయనను గౌరవిస్తాం

- కేసీఆర్ చెప్పినంత మాత్రాన తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా? అని ప్రశ్న
- ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుందన్న టీపీసీసీ చీఫ్



తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసిందని, ఉద్యమ నేతగా మాత్రమే ఆయనను గౌరవి స్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ చెప్పినంత మాత్రాన తెలంగాణలో కాం గ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా అని ఆయన ప్రశ్నిం చారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ

వివరాలు 2లో..

## నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఎన్నికల ప్రచారానికి సంబంధించి మూడు పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు
- ఈ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేశారన్న న్యాయవాది



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయనపై మూడు పోలీస్ స్టేషన్‌లలో

వివరాలు 2లో..



## ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై చైర్మన్ వేటు

వివరాలు 2లో..

- 9 నెలలుగా ఒక్క రూపాయి కూడా ఆదాయం రాలేదన్న జీవీ రెడ్డి
- జీఎస్టీ అధికారులు రూ.377 కోట్లు ఫైన్ విధించిన విషయం తనకు చెప్పలేదని వెల్లడి
- అధికారులు సహకరించడంలేదని ఆరోపణ

# జగన్ దోస్తానా కోసం కృష్ణా నీళ్లు తాకట్టు

శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగించేందుకు 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని ఆరోపించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగింతకు కూడా 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు. ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని ఆరోపించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు.

కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు ఉత్తమ్. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని

కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వేలకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నిళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

**ఇరిగేషన్ మంత్రిగా కాదు.. హరీశ్ దేనికి పనికి రాడు: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. హరీశ్ ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికిరాడని విమర్శించారు. తాము 12 గంటలకు మీటింగ్ అనగానే ముందే వచ్చి హరీశ్ మాట్లాడిపోయారని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని ఏలి.. తెలంగాణను మోసం చేశారని ఆరోపించారు ఉత్తమ్.

ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని ఆరోపించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగించేందుకు 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని ఆరోపించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల బోర్డుకు అప్పగిస్తామని 2021లో ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు.

# భారత్‌లో ఎవరినో గెలిపించడానికి రూ.182 కోట్లు

- మొదటి పేజి తరువాయి

ఓటింగ్‌ను పెంచడంద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ఆయన ప్రయత్నించారని విమర్శించారు. అందుకే డోజ్ దానిని రద్దు చేసిందని సమర్థించుకున్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై భారత్‌లో దుమారం రేగింది. విదేశీ సంస్థల చేతుల్లో రాహుల్‌గాంధీ కీలుబొమ్మలా మారారని భాజపా ధ్వజమెత్తింది. ట్రంప్‌వి అర్థం లేని ఆరోపణలని కాంగ్రెస్ స్పష్టంచేసింది. 'భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడం కోసం మనమెందుకు రూ.182 కోట్లు (21 మిలియన్ డాలర్లు) ఖర్చు చేయాలి.. బహుశా ఆ దేశంలో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోంది. ఈ విషయాన్ని భారత్‌కు తప్పనిసరిగా తెలియజేయాలి. అదే కీలక ముందడుగు అవుతుంది' అని మయామీలో గురువారం జరిగిన ఎఫ్ఐఐ ప్రయారిటీ సదస్సులో ట్రంప్ పేర్కొన్నారు. ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన నిధులను రద్దు చేసినట్లు ప్రకటించింది. డోజ్ నిర్ణయం.. భారత్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది. దీనిపై ట్రంప్ ఓ వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించారు. తాజాగా మరోసారి దానినే ప్రస్తావించారు.

భారత్ ప్రయోజనాలను పణంగా పెడుతూ విదేశీ సంస్థలకు రాహుల్ సాధనంగా మారారని భాజపా ధ్వజమెత్తింది. ట్రంప్ వ్యాఖ్యలతో 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు నిజమని తేలిందని పేర్కొంది. విదేశీ శక్తులతో కలిసి రాహుల్ గాంధీ.. భారత్ వ్యూహాత్మక,

భౌగోళిక ప్రయోజనాలను దెబ్బతీయాలని చూశారని భాజపా ఐటీ సెల్ విభాగాధిపతి అమిత్ మాలవీయ విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ స్పష్టం చేసింది. 'యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై శ్వేత పత్రాన్ని కేంద్రం విడుదల చేయాలి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు.

# రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత ఆరోగ్యబీమా?

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం అంది స్తున్నారు. కొత్త బీమా విధానంలో వార్షిక పరిమితి, ఇతర షరతులతో నిమిత్తం లేకుండా.. ప్రజలందరికీ ఉచితంగా బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు వీలుగా టెండరు డాక్యుమెంట్ సిద్ధమైంది. ప్రతి కుటుంబానికి ఇప్పుడున్న రూ.25 లక్షల వార్షిక పరిమితి వైద్య సేవలు అలాగే కొనసాగుతాయి. అయితే...ఏడాదికి రూ.2.5 లక్షల వైద్య సేవలు ఉచితంగా అందించేలా టెండరు పిలుస్తారు. ఆపైన చికిత్సకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు భరిస్తుంది. దీనిని 'హైబ్రిడ్' విధానంగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఏడాదికి రెండున్నర లక్షల్లోపు వ్యయమయ్యే చికిత్సలు పొందేవారి సంఖ్య రాష్ట్రంలో 97% వరకుంది. సీఎం చంద్రబాబు స్థాయిలో నిర్ణయం జరిగిన అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నుంచి బీమా విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పనపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. ఆ మేరకు ప్రతిపాదనల్లో కొన్ని మార్పులు చేర్పులు చేయనున్నారు.

**ఉద్యోగులు, పెన్షన్‌దారులు, జర్నలిస్టులు మినహా**

ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉన్న వారికి ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయి. ఈ పరిధిలో 1.43 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కలిపి 8.5 లక్షల మంది ఉన్నారు. బీమా పథకం కింద ఏడాదికి ఒక్కో ఉద్యోగి, పెన్షనర్ సుమారు రూ.7వేల వరకు చెల్లిస్తున్నారు. జర్నలిస్టులు కూడా ప్రీమియాన్ని చెల్లిస్తున్నారు. ప్రీమియం చెల్లించే జాబితాలో ఉన్న వారికి మినహాయించి, మిగిలిన వారందరికీ బీమా విధానాన్ని వర్తింపచేసేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధంచేశారు.

**టెండరు ఇలా..!**

నిర్దేశించిన రెండు యూనిట్లకు కలిపి ఒక టెండరు పిలుస్తారు. తక్కువ మొత్తాన్ని కోట్‌చేసి, ఎల్1గా ప్రైవేట్ కంపెనీ వస్తే.. అదే ధరకు సేవలు అందించేందుకు వీలుగా ప్రభుత్వ రంగ సంస్థను ఆహ్వానిస్తారు. దీనికి ప్రభుత్వ రంగ సంస్థ ఆమోదం తెలిపితే మరో యూనిట్ బాధ్యత అప్పగిస్తారు. ఒకవేళ ప్రభుత్వ రంగ సంస్థనే ఎల్1గా వస్తే రెండు యూనిట్ల బాధ్యతను అప్పగిస్తారు. ప్రభుత్వరంగ సంస్థ ద్వారా సేవలు కొనసాగించేలా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

3 నెలలకొకసారి ముందుగానే చెల్లింపులు!

పస్తుతం ట్రస్టు ద్వారా.. రోగి చికిత్సకు ముందస్తు అనుమతి లభించేందుకు 24 గంటల వరకు సమయం పడుతోంది. బీమా విధానంలో 6గంటల్లోనే చికిత్స ప్రారంభ అనుమతి లభిస్తుంది.

చికిత్సకు ఆమోదం తెలిపేందుకు బీమా సంస్థ నిరాకరిస్తే వెంటనే అప్పీలు చేసుకునే వెసులుబాటును కల్పిస్తారు. ఈ విధానంలో ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఉంటాయి.

ఎంపికచేసిన బీమా కంపెనీ మూడేళ్లపాటు సర్వీసు అందించాలి. ప్రతి ఏడాది పనితీరు సమీక్షిస్తారు.

ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు అనుబంధ ఆసుపత్రులు బీమా విధానంలోనూ కొనసాగుతాయి. వైద్య మిత్రల సేవలను కొనసాగిస్తారు.

ఎంపికచేసిన బీమా సంస్థలకు ప్రతి మూడునెలలకొకసారి ప్రభుత్వపరంగా ముందుగానే చెల్లింపులు చేస్తారు. దీనివల్ల బిల్లుల చెల్లింపుల సమస్యలు తలెత్తవు.

రోగులకు అందించిన చికిత్స వివరాలు అందిన తర్వాత బీమా సంస్థలు సాధ్యమైనంత త్వరగా చెల్లింపులు చేసేలా నిర్దేశిత గడువును కూడా టెండరు డాక్యుమెంట్‌లో పొందుపరుస్తున్నారు.

ప్రస్తుతం 30 రకాల స్పెషాలిటీలతో కలిపి 3,257 రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటిని అలాగే కొనసాగిస్తారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద అందే 1,949 రకాల చికిత్సలూ ఇందులో ఉన్నాయి. .

బీమా ప్రీమియం కింద ప్రభుత్వం చెల్లించే మొత్తం కంటే తక్కువగా ఖర్చు అయితే..అందులో నిర్వహణ వ్యయమొత్తాన్ని కంపెనీలు మినహాయించుకుని మిగిలిన దానిని వెనక్కి ఇచ్చేయాలి. ఎక్కువైతే మాత్రం బీమా కంపెనీ భరించాలన్న విధంగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

**ప్రీమియం రూ.2,500 వరకు ఉండొచ్చు!**

ప్రతి కుటుంబం తరపున ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం రూ.2,500 వరకు ఉండొచ్చని అంచనా. జాతీయ స్థాయిలో పిలిచే టెండర్ల ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ బీమా కంపెనీలు పోటీపడతాయి. తమిళనాడు, ఝార ండ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ బీమా సంస్థల ద్వారా అక్కడి వారికి వైద్య సేవలు అందుతున్నాయి. డబ్ల్యూహెచ్ఓ అధ్యయన ఫలితాలు, వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఉత్తమ పద్ధతులను ప్రభుత్వం సమీక్షించింది.

# ఇలాగైతే హైడ్రాను మూసేస్తాం

- మొదటి పేజి తరువాయి

దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ విచారణకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పార్కు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారంటూ గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కూల్చివేతలు చేపట్టిందని తెలిపారు.నిర్మాణాలకు 2023 నవంబరు 15న పంచాయతీ అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. గతంలో పంచాయతీ కార్యదర్శిని బెదిరించి అనుమతులు తీసుకున్నారని, తర్వాత ఆ అనుమతులను రద్దు చేస్తూ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాతే హైడ్రా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. రహదారులకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని 'బుల్డోజర్ కేసు'లో సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఇదే కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చట్టపరమైన ప్రక్రియ ద్వారా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేస్తూ.. తాను 20కి పైగా ఇలాంటి ఉత్తర్వులు జారీ చేశానని, అయినా పిటిషన్లు వస్తూనే ఉన్నాయన్నారు. పంచాయతీ కార్యదర్శిని బెదిరించి అనుమతులు తీసుకున్నారని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. 2023లో అనుమతులు మంజూరు చేస్తే 2025లో ఎలా రద్దు చేస్తారని, ఇన్నేళ్లు ఏం చేశారని నిలదీశారు. గత విచారణ సందర్భంగా ఈ ఉత్తర్వులను ఎందుకు సమర్పించలేదన్నారు. పార్కు స్థలాన్ని కబ్జా చేశారని గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టామంటున్నారని, అదే అసోసియేషన్ హైడ్రా రాకముందు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు.పార్కు ఆక్రమణ జరుగుతోంటే ఎందుకు మౌనంగా ఉందని అడిగారు. ప్రస్తుతం హైడ్రా భుజంపై తుపాకీ పెట్టి కాల్చుతున్నారని వ్యాఖ్యానించారు. పార్కు స్థలమన్నది నిర్ణయించడానికి మీరెవరని, హక్కులను నిర్ణయించాల్సింది సివిల్ కోర్టు అన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. లేఔట్‌కు అనుమతులను సర్పంచ్ మంజూరు చేశారని, ఆ అధికారం సర్పంచ్‌కు ఎక్కడుందన్నారు. పిటిషనర్‌ను కబ్జాదారుగా ఎలా పేర్కొంటారని హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను నిలదీశారు. కబ్జాదారుగా నిర్ణయించడానికి మీరెవరన్నారు. తాను పిటిషనర్‌ను సమర్థించడం లేదని, అధికారులు చట్టప్రకారం ముందుకెళ్లడం లేదన్నదే తన ఆవేదన అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రస్తుతం పిటిషనర్‌కు చెందిన స్థలంలో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రాను ఆదేశిస్తూ విచారణను మార్చి 5కి వాయిదా వేశారు.

## గండ్ర వెంకటరమణా రెడ్డే ఈ హత్య చేయించిండు

- మొదటి పేజి తరువాయి

కిరాయి హత్యలు చేయించడం తప్ప కేసీఆర్ తో ఏమీ కాదని అన్నారు. రాజలింగమూర్తి హత్యలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, గండ్ర వెంకటరమణారెడ్డి పాత్ర కీలకంగా ఉందని ఆరోపించారు. చక్రధర్ గౌడ్ కు రక్షణఅవినీతిపై పోరాడే వారికి తమ ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. హరీశ్ రావు మీద పోరాటం చేస్తున్న చక్రధర్ గౌడ్ కు రక్షణ కల్పిస్తామని మంత్రి చెప్పారు. తెలంగాణను పదేండ్లు దోచుకొని ఎదురు తిరిగిన వాళ్లను చంపేస్తారా..? అని ప్రశ్నించారు.

## రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసింది.. అలా మాత్రమే ఆయనను గౌరవిస్తాం

- మొదటి పేజి తరువాయి

ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని, తమ గ్రాఫ్ ఎలా పడిపోతుందని నిలదీశారు.ఫామ్ హౌస్‌లో కూర్చొని పెన్ను, పేపర్‌తో గీస్తే గ్రాఫ్ పడిపోతుం దా అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఏడాది పాలనలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రుణమాఫీతో సహా పలు కీలక హామీలను నెరవేరుస్తుంటే గ్రాఫ్ ఎలా పడిపోతుందో చెప్పాలన్నారు. కేసీఆర్ గ్రాఫ్ మొత్తం నేలమట్టమై ఫామ్ హౌస్‌కు పరిమితమైందని విమర్శిం చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పూ ర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని వ్యాఖ్యా నించారు. తండ్రీకొడుకులు మాత్రమే పార్టీలో ఉంటారని ఆయన అన్నారు. కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిందని విమర్శించా రు. ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే మంచిదని హితవు పలికారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే బలం లేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.

## నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

కేసులు నమోదయ్యాయి. నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్, బేగంబజార్ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి.ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ కోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 23వ తేదీకి వాయిదా వేశారు.

## ఏపీని జగన్ అప్పులకుప్పగా మార్చడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి

ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చ డం వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తా యని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయ న మీడి యాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల నేతలు సమన్వయంతో కలిసి ముం దుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో తాను కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయానని తెలిపారు. తనకు ఇప్పటికీ వెన్ను నొప్పి బాధిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. అప్పులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమని పవన్ కల్యాణ్ తెలిపారు. తన మంత్రిత్వ శాఖ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై చైర్మన్ వేటు

కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా ఫైబర్ నెట్ కు పైసా ఆదాయం రాలేదని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థలో ఉన్నతాధికారులు సహకరించడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఉన్నతాధికారులను తొలగిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఫైబర్ నెట్ బిజినెస్ హెడ్ గంధంచెట్టు సురేష్, ప్రొక్యూర్మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ భరద్వాజలకు ఉద్వాసన పలికినట్లు తెలిపారు.గత ప్రభుత్వ పెద్దలతో చేతులు కలిపి తొలగించిన ఉద్యోగులకూ జీతాలు చెల్లించారని జీవీ రెడ్డి మండిపడ్డారు. ఫైబర్ నెట్ లో సంస్కరణలు ప్రతిపాదిస్తూ 400 మంది ఉద్యోగులను తొలగించాలని ఆదేశించినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఆదేశాలపై ఎండీ, ఈడీ సంతకాలు చేయలేదన్నారు. ఇటీవల జీఎస్టీ అధికారులు ఫైబర్ నెట్ కు రూ.377 కోట్లు జరిమానా విధించిన విషయాన్ని తన దృష్టికి తీసుకురాలేదని చెప్పారు. ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేదని, సంస్థకు రూపాయి ఆదాయం రాలేదని తెలిపారు. ఎండీ దినేశ్ కుమార్ ఒక్క ఆపరేటర్ ను కూడా కలవడం లేదని, కనీసం సిబ్బందికి టార్గెట్లు కూడా పెట్టడంలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శలపాలు చేయడానికి గత ప్రభుత్వ పెద్దలతో కలిసి దినేశ్ కుమార్ కుట్ర పన్నినట్లు జీవీ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. తొలగించిన ఉద్యోగులకు చెల్లించిన జీతాల సొమ్మును దినేశ్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారుల నుంచి వసూలు చేయాలంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హిమాలయాలకు వెళ్తున్నారా.. ఏంటీ?

- మొదటి పేజి తరువాయి

దిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో ప్రధాని నరేంద్రమోదీ సరదాగా సంభాషించారు. రామ్‌లీలామైదాన్‌లో జరిగిన ఈ వేడుకకు హాజరైన పవన్‌కల్యాణ్ ఆధ్యాత్మిక వస్త్రధారణలో ఉండటం గమనించిన ప్రధానమంత్రి 'ఇవన్నీ వదిలేసి మీరు హిమాలయాలకు వెళ్లాలనుకుంటున్నారా? అక్కడికి వెళ్లడానికి ఇంకా చాలా సమయం ఉంది. మీరు ఇప్పుడు ప్రజల కోసం పనిచేయాలి' అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని పవన్‌కల్యాణ్ మీడియాతో చెప్పారు. దిల్లీలో 27 ఏళ్ల తర్వాత భాజపా గెలుపు చరిత్రాత్మకం అని అభివర్ణించారు.

**ఏపీలో సమన్వయంతో ముందుకెళ్తున్నాం**

ంధ్రప్రదేశ్‌లో కూటమి పక్షాలు సమన్వయంతో ముందుకెళ్తున్నట్లు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఈమేరకు స్పందించారు. తనకు వెన్నునొప్పి కారణంగా కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని, ఇప్పటికీ తనను వెన్ను నొప్పి బాధిస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని స్పష్టంచేశారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ హామీలను నెరవేర్చుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీశాఖలు తనకు చాలా ఇష్టమైనవని, వాటిని తాను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నానని పేర్కొన్నారు.

## వైసీపీ అధినేత జగన్‌తో వాసుపల్లి భేటీ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 20 : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని..విశాఖ దక్షిణ నియోజకవర్గ కో%-%ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం భేటీ అయ్యారు. శ్రీకాకుళం జిల్లాలోని వివిధ కార్యక్రమాల నిమిత్తం ట్రాన్సిట్ హాల్ట్‌పై విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికొచ్చిన జగన్‌ను వాసుపల్లి కలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ అభివృద్ధిపై వీరిద్దరి మధ్య కాసేపు చర్చ సాగింది. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరడం లేదని వాసుపల్లి తెలియజేయగా, వైసీపీ తరఫున ఆ బాధ్యతను పార్టీ కార్యకర్తలంతా పోరాడి ప్రజలకు సేవ చేయాలని జగన్ సూచించారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు, మత్స్యకారులకు అందాల్సిన భరోసా వివిధ సమస్యలను జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న నేతల్ని కార్యకర్తలను గుర్తించి నూతనంగా పలు అనుబంధ సంఘాల బాధ్యతలు పార్టీ అందజేయడంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారని జగన్ దృష్టికి వాసుపల్లి గణేష్ కుమార్ తీసుకువెళ్లారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏ వర్గానికి కూడా ఇప్పటివరకు న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. పైగా నాడు వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పాలన పూర్తిగా కనుమరుగయ్యేలా కూటమి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలకు ప్రజలు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రజల తరఫున వైసిపి ప్రభుత్వం ఇప్పుడు అండగా ఉంటుందని, జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో దక్షిణ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించిన సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్.






సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 20, భద్రాచలం తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కిష్టారాంలో సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ కొంటా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) సూరజ్‌పాల్ వర్మ, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం గ్రామస్తులలో భద్రతా భావాన్ని కలిగించడం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అన్ని సంక్షేమ పథకాల గురించి సాధారణ ప్రజలకు సమాచారం అందించడమని తెలిపారు. ఫిబ్రవరి 18, 2020న కడుటి గుబ్బల్‌లో నక్సలైట్లతో పోరాడుతూ అమరవీరుడైన షహీద్ కన్షా మాంఝీకి పుష్పగుచ్ఛాలు అర్పించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమైంది. మంగళగూడ, సనంపెంట, కిష్టారాం, అమపెంట, కాసారం, పటేల్‌పర, బజార్‌పర మరియు పలోడి వంటి సమీప గ్రామాల నుండి దాదాపు 250 మంది గ్రామస్తులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామస్తులకు చీరలు, దుప్పట్లు, లుంగీలు-ధోతీలు, చెప్పులు, పాత్రలు, సోలార్ లైట్లు, నీటి నిల్వ ట్యాంకులు, మరియు వ్యవసాయ పనిముట్లైన స్పేడ్స్, పికాక్స్, కొడవళ్లు మరియు కలుపు తీసే పనిముట్లు వంటి ముఖ్యమైన వస్తువులను పంపిణీ చేశారు. పిల్లలకు విద్య మరియు వినోదాన్ని ప్రోత్సహించడానికి, కిష్టారామ్ ఆశ్రమ పాఠశాలకు టెలివిజన్‌తో పాటు పాఠశాల యూనిఫాంలు, బ్యాగులు, నోట్‌బుక్‌లు, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు మరియు క్రీడా పరికరాలను అందించారు. కాసారం క్రికెట్ అసోసియేషన్‌కు బ్యాట్లు, బంతులు, వాలీబాల్‌లు మరియు ఫుట్‌బాల్‌లు వంటి క్రీడా వస్తువులను కూడా పంపిణీ చేశారు. అదనంగా, గ్రామస్తుల రాకపోకలను సులభతరం చేయడానికి సైకిళ్లను పంపిణీ చేశారు.వారి ఆధ్వర్యంలో నే వైద్య శిబిరం కూడా నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 80 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం లో, రేంజ్ కొంటా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) సూరజ్‌పాల్ వర్మ గ్రామస్తులను ఉద్దేశించి, వారితో సంభాషించారు. ఏవైనా సమస్యలు ఉంటే శిబిరాన్ని సందర్శించ వచ్చని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెకండ్- ఇన్-కమాండ్ గజేంద్ర బహదూర్ సింగ్, సెకండ్-ఇన్-కమాండ్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ శ్రీ సునీల్ ఖించి, నిశాంత్ సూద్ మరియు కృష్ణ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్లు డాక్టర్ ఎన్. శ్యామ్ కుమార్, డాక్టర్ నిఖిల్ కుమార్, ఇతర సబార్డినేట్ అధికారులు మరియు 212 బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అటకెక్కిన కూటమి హామీలు

- పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన జగనన్న
- వాసుపల్లి ని కలిసిన అనుబంధ సంఘం విభాగాల ప్రతినిధులు



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 20 : వైసిపి కి మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైసిపి సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆశీలమెట్ట కార్యాలయంలో నూతనంగా నియమితులైన వైయస్సార్సీపి సౌత్ వికలాంగుల విభాగం అధ్యక్షుడు గరికిన చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి పద్మనాభం అమ్మాజీ వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించారు. వాసుపల్లి గణేష్ కుమార్ చొరవతో జిల్లా పెద్దలు పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ గత తప్పిదాలు సరిచేసుకుంటూ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారన్నారు. కూటమిపాలన ఎన్నికల ముందు చెప్పింది ఒకటి చేస్తోంది ఒకటని ఎద్దేవా చేశారు. అధికారం కోసం చేతకాని హామీలు ఇచ్చి చంద్రబాబు మరొకసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించుకున్నాడన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఉండి ఉంటే కోట్లాది రూపాయలు సంక్షేమాన్ని ప్రజలకు అందేవన్నారు. అక్క చెల్లెమ్మలకు గాని, నిరుద్యోగులకు, మత్స్యకారులకు మచ్చుకైనా భరోసా కనిపించడం లేదన్నారు. ఇప్పటికే ప్రజలకు కూటమి పాలన తేటతెల్లమయిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా వెనక్కి వెళ్ళిపోయాఅన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు మాటల గారడీలు తప్ప సూపర్ సిక్స్ లో ఒక్క సిక్సు కూడా కొట్టలేరన్నారు. ప్రజల కోరుకునే విధంగా మళ్లీ అధికారంలోకి వైసిపి ప్రభుత్వం వస్తుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, సౌత్ మహిళా అధ్యక్షురాలు వాసుపల్లి బంగారమ్మ ,35 వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనకరెడ్డి, 42 వ వార్డ్ అధ్యక్షులు బేశెట్టి ప్రసాద్, 30 వ వార్డ్ ఇంచార్జి దస్మాంతుల చిన్ని,రేయి డేవిడ్ రాజ్, మల్ల బుజ్జి,గంగాధర్, అజయ్, గనకాల రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భిన్న రుచుల సమ్మేళనం తో "టేస్టీ ఫుడ్ ఫెస్టివల్".



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 20, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచలో మహిళా సాధికారిత, భాగ్య, ఎన్ఎస్ఎస్ మరియు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు టేస్టీ ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణలోని సంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రదర్శించిన వంటకాలు అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి.తెలంగాణ వంటకాలైన పులిహోరా, రాగిజావ, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, మరియు సేమ్యా డబల్ కా మీటా, ఫ్రూట్ సలాడ్, క్యారెట్ హల్వా,వంటి వివిధ రకాల వంటకాలు దాదాపు 40 కి పైగా రకాలను తయారు చేసి ప్రదర్శించి వాటిని విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఒక్కొక్క ఐటమ్ 10 రూపాయలు 15 రూపాయలు 20 రూపాయలకు అమ్మడం జరిగింది దీనిని నగదు రహిత లావాదేవీల కోసమని కామర్స్ విభాగం వారు క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడు తుందో విద్యార్థినులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహారపదార్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ దోహదపడతాయన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జె మాధవి మాట్లాడుతూ.. కళాశాలలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం వలన విద్యార్థులు వివిధ సంస్కృతులను అనుభవించడానికి, అభినందించడానికి వీలు కల్పించడం,వంట నైపుణ్యాలు, జట్టుకృషిని నేర్చుకోవడానికి ప్రోత్సహించడం,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో సమాజ భావాన్ని పెంపొందించడం,విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వర రావు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ కొండలరావు డాక్టర్ టి అరుణ కుమారి డి రమేష్ విజయప్రసాద్ డాక్టర్ శెట్టి స్వరూప రాణి కోటగిరి రాంబాబు పొట్ల పువ్వు శ్రీనివాసరావు విమల దీపిక మాధవి కరీమా కావ్య పర్వీన్ హారిక లీల సౌమ్య బాబ్జి రమేష్ ధర్మారావు శ్రీను భాను పవన్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు

## పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ద్వారా వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20,భద్రాచలంలోని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగేటువంటి బియ్యం పంపిణీ కార్యక్రమంలో గురువారం ముఖ్య అతిథులుగా జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బి వంశీ తేజ నాయక్, మరియు సభ్యులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పొడుతూరి ప్రేమ్ సాయి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగులకు వృద్ధులకు మరియు పేదలకు ప్రతినెల దాతల సహకారంతో బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే ఈ సమస్య ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా ప్రతిరోజు మా ఇంట్లో చూస్తాను కనుక ఈ బాధ పడే వారికి చేయూతగా ఉండాలని నా వంతు సాయం నేను అందించాలని ఈ సమాజంలో అనేకమంది వికలాంగులు అనేక అవస్థలు పడుతున్నారని అలాగే వృద్ధులు పేదలకు కొన్నిచోట్ల కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు అలాగే దాతలు కూడా సహకరించి మా యొక్క సేవా సమితి చేసే సేవా కార్యక్రమాలకి తగినంత సహాయ సహకారాలు అందించి వారు కూడా పాల్గొని మా యొక్క సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు కోటా ప్రభాకర్ రావు, మారం ఈశ్వర్ రెడ్డి, కుంజా అర్జున్, పెనుబల్లి దుర్గారావు, అలవాల రాజా పెరియర్, కొప్పుల తిరుపతి, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మరియు మారం వీరమణి ఇతర తదితరులు పాల్గొన్నారు

## స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోవాలి.

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ ఫిబ్రవరి 20 :నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు ఐకమత్యం తో కలిసికట్టుగా ఉండి స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని ఆర్థికంగా వెసులుబాటు తో జీవనోపాది కల్పించుకొని పదిమందికి ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

గురువారం ఆళ్లపల్లి మండలం శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ సభ్యులకు సబ్సిడీ కింద మంజూరైన చెక్కును అందించి ఇటుకలు తయారు చేసే విధానాన్ని మరియు ఇటుకల కొరకు వాడే యాష్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వస్శక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన యువకులు నలుగురు 15 లక్షల సబ్సిడీతో 25 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి, యువకులు సమన్వయంతో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుగాని జీవనోపాధి పెంపొందించు కోవడం చాలా సంతోషకరమని అన్నారు గిరిజన యువతి, యువకులు యూనిట్ ను నడుపుకొని జీవనోపాధి పెంపొందించు కోవడానికి 25 లక్షల యూనిట్ కాస్ట్ తో శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ నెలకొల్పుకొని దాని ద్వారా తయారు చేసిన ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. ఇటుకల తయారీ కోసం మరియు సిమెంటు సొంతంగా తామే కొనుగోలు చేసుకుని నాణ్యత గల ఇటుకలు తయారు చేసి సరసమైన ధరలకు అమ్ముకోవాలని అన్నారు. శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ యూనిట్ నెలకొల్పుటకు 25 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ లభించిందని, 2.5 లక్షలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ తో యూనిట్ను ఏర్పాటు చేసుకున్నామని, 7.5 లక్షలు బ్యాంకు రుణము లభించిందని, దానితో శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ ను అభివృద్ధి చేసుకుంటామని గిరిజన యువతి,యువకులు పిఓకి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, ధనలక్ష్మి బ్రిక్స్ యూనిట్ సభ్యురాలు సుశీల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబ వివాహానికి ఆర్థిక సాయం అందజేత - సేవాదాత శ్రీకాంత్

ఫిబ్రవరి 21 ( సీ కే న్యూస్) చేగుంట :నిరుపేద వివాహానికి బియ్యం అందించిన సంద్రుగు శ్రీకాంత్ చేగుంట మండల పరిధిలోని ఉల్లితిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన నల్ల పద్మ సత్యనారాయణ కూతురు శిరీష వివాహానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్టు కిషోర్, దాసరిఅంతయ, మెట్టు భూపాల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పార, పలుగు పట్టి మట్టి తవ్విన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 20,** టేకులపల్లి మండలం లో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామ పంచాయతీల లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న ఫారం చెరువు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులుగా పనిచేస్తున్నారు, పని ప్రదేశంలో త్రాగునీరు వసతి కల్పిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ పలుగు పారా పట్టి మట్టిని తవ్వికూలీల లో ఉత్సాహన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు, పనిచేసే ప్రాంతం లో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోయగూడెం లో రైతు పకీర్ కు చెందిన పొలంలో ఆగస్టు నెలలో నాటి సాగు చేస్తున్న మునగ సాగును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మునగ కాయలతో పాటు ఆకు ను కూడా పొడిచేసి అమ్మవచ్చుని, రైతులు లాభదాయకమైన మునగ పంట పండించి ఆర్థికా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం చింతలంక గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని, వేసవిలో ఎండ ప్రభావం వల్ల మొక్కలు చనిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పొయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన మట్టి కట్టల పనిని పరిశీలించి తగు సూచనలు చేశారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఎల్పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20.**
సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు లాభ నష్టాలను, బలాలు బలహీనతలు బేరీజు వేసుకొని అందరూ ఐకమత్యం తో కలిసికట్టుగా ఉండి పరిశ్రమలు నడిపిస్తే లాభాల బాటలో నడుస్తాయని సిఐఓటి డైరెక్టర్ ఉదయ్ కుమార్ ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యులకు సూచించారు.

గురువారం వైటీసీలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు సక్రమంగా నడవాలంటే తప్పని సరిగా యూనిట్ సభ్యులందరూ బాధ్యతగా తమకు సంబంధించిన పనులు సక్రమంగా నిర్వహిస్తే ప్రతి పరిశ్రమ లాభాల బాటలో నడుస్తుందని, సభ్యులు ముఖ్యంగా తయారు చేసే వస్తువులు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి అందరితో పరిచయాలు పెంచుకోవాలని, ముడి సరుకులు కొనుగోలు చేసిన దగ్గర నుండి తయారుచేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేయాలని, పరిశ్రమలు పెట్టుకున్నా యూనిట్ సభ్యులు అందరూ ఒక దగ్గర ఉండకుండా మార్కెటింగ్ సౌకర్యం కొరకు కొందరు, ముడి సరుకులు కొనుగోలు కొరకు కొందరు, గ్రామాలలో పరిచయాలు పెంచుకోవడాని కి కొందరు రికార్డులు మెయింటైన్ చేయడాని కి కొందరు తలా ఒక పనులు పంచుకోవాల ని, యూనిట్ సభ్యులు అందరూ కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఖర్చుల వివరాలు లాభనష్టాల వివరాలు చర్చించుకోవాలని అన్నారు. ఈ మూడు రోజుల శిక్షణలో మార్కెటింగ్, క్రియేటివిటీ, మీలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమలు నడిపించుకుంటే ప్రతి పరిశ్రమ లాభాల బాటలో నడుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, సి ఐ ఓ టి శిక్షకుడు విజయ్ కుమార్, భవిత సెల్ సిబ్బంది మణి కుమారి, సమ్మయ్య, దినేష్ 25 యూనిట్ కి సంబంధించిన 30 మంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలే ముద్దు పెద్దఆపరేషన్ లు వద్దు.

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవము సురక్షితం శ్రేయస్కరం
- గర్భిణీ స్త్రీల ఆవాహన సదస్సు లో ప్రభుత్వవైద్యఅధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్.




**సి కె న్యూస్ ప్రతినిధి:**ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ అసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం , శ్రేయస్కరం మరియు తల్లి బిడ్డలకు ఆరోగ్యకరం అన్నారు. తల్లి గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డను ప్రసవించే వరకు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. లేనిచో తల్లీ బిడ్డల ప్రాణాలకు ప్రమాదకరం అన్నారు. పౌష్టిక ఆహారంతో పాటు చిన్న చిన్న వ్యామాలు, యోగ చేయటం ఏంతో అవసరమని అన్నారు, ఈ సమయంలో వైద్యుల సలహా లేకుండా ఏటువంటి అనవసరమైన మందులు వేసుకరాదన్నారు. ముఖ్యంగా పెద్ద బరువులను ఏత్తకూడదు, మరియు రేడియేషన్ కి, ఎక్స్ రే లకు దురంగా ఉండాలన్నారు, లేనిచో పుట్టే బిడ్డలు అంగవైఖల్యంతో పుడతారన్నారు . కాని వైద్యుల సలహాతో మాత్రమే మందులను వాడాలన్నారు, ఎప్పటికప్పుడు వైద్యుల సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకుంటు, వైద్యుల సూచనల పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజయ లక్ష్మీ , నర్సింగ్ అఫీసర్ లు వినోద, శోభ, పార్మసిస్ట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# బాలమేళాలు విద్యార్థుల కనీస సామర్థ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి.




**భద్రాచలం టి. రమ, మండల విద్యాశాఖ అధికారి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఫిబ్రవరి 20,** భద్రాచలం పట్టణంలో ఎస్ఎన్ఎం, జడ్పీహెచ్ఎస్ కొర్రాజుల గుట్ట భద్రాచలం లో కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జరిగిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి . రామకృష్ణ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎం ద్వారా వెనుకబడిన పిల్లల యొక్క సామర్థ్యాలను వెలికి తీయవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి టి .రమ మాట్లాడుతూ బాలమేళాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల కనీస సామర్థ్యాలు వెలికి తీయవచ్చునని, విద్యార్థుల మధ్య పాఠశాలల మధ్య స్నేహ పూర్వక పోటీ తత్వాన్ని ఏర్పరచ వచ్చని తెలియజేశారు. ఉపాధ్యాయులు అందరు అంకితభావంతో పని చేస్తూ అందరు పిల్లలు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరినారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ పాఠశాల గా ఎన్నికైన, "మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ " పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ ని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు అందరి కృషి మరియు కాలనీలోని విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో జగదీష్ కాలనీ పాఠశాలని మండలంలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ మరియు ఎస్ఆర్ఎన్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ , రమేష్ చంద్, కృష్ణ కుమారి ప్రధానోపాధ్యాయుల , కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సిఆర్ పీ రామకృష్ణ మరియు గోపి కృష్ణ, ఎం ఆర్ సి సిబ్బంది విజయ్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అందరికీ అసిస్టెంట్ సెక్రటరీ రామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

# టీచర్ ఎమ్మెల్సీగా పూల రవీందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి.

**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం భద్రాచలం విభాగం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20,** భద్రాచలం ఉపాధ్యాయ అధ్యాపక బృందం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ భద్రాచలం విభాగం కోరుతుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు బీసీ ఇంటలెక్చవల్ ఫోరం వత్తిడి చేస్తుంది. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గత మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు . తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ గా వ్యవహరించి సకల జనుల సమ్మె లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆన్ డ్యూటీ( ఓ డీ) సౌకర్యం కల్పించారు. రెండుసార్లు ప్రభుత్వంతో చర్చించి ముఖ్య మంత్రి ని మెప్పించి మెరుగైన పి ఆర్ సి ఇప్పించడంలో కీలక భూమిక పోషించారు. గత ఆరు సంవత్సరాల క్రితమే పండిట్, పీఈటీల అబ్రిగ్రేడేషన్ జీవోలు సాధించారు. వారికి పదోన్నతులు కల్పించడంలో అతని వంతు పాత్ర పోషించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల లో పనిచేసే మహిళా సిఆర్టిలకు 12 నెలల వేతనాలు, ప్రసూతి సెలవులు కేంద్రమంత్రి జగదేకర్ ను ఒప్పించి ఇప్పించారు. రాష్ట్ర ప్రభుత్వాని కి ప్రాతినిధ్యం చేసి



30 శాతం కాంట్రాక్టు ఉద్యోగులకు ఫిట్మెంట్ అందేలా చూశారు. ఈ మధ్యకాలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు , చైల్డ్ కేర్ లివ్, ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి కి ప్రాతినిధ్యం చేసి ఒప్పించారు.

బహుజన ఉపాధ్యాయులు బలపరిచిన సంఘాల మద్దతుతో ప్రచారంలో ముందుకు పోతున్న పూల రవీందర్ ని గెలిపించాలి. ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు చూస్తుంటే తొలి ప్రాధాన్యత ఓటు లోనే విజయం సాధించే అవకాశం కనిపిస్తుంది. దీనిని ముందుకు తీసుకు వెళ్ళేదానిలో భాగంగా ఈరోజు భద్రాచలం పట్టణంలోని ఈ సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ పో రం తెలంగాణ రాష్ట్రం కోఆర్డినేటర్ డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్,భద్రాచలం బీసీ ఐక్య వేదిక డివిజన్ కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు, ప్రధాన కార్యదర్శి బండారి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు అనుగోతు నరసింహ చారి, మేకల మల్లు యాదవ్, ట్రెజరర్ కోపనాతి శాంతారావు, హరిహర కుమార్ ఖమ్మం మొదలగువారు ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించడం లో రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం.

- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి.
- పీ డీ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు.
- కాంపాటి పృథ్వీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20,**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం భద్రాచలం జూనియర్ కళాశాల విద్యార్థులు పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివప్రశాంత్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యా సంస్థలన్నింటి లో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్ద భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యా రంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించ బడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు.విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నూతన ముసాయిదాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను వైస్ ఛాన్సలర్ గా నియమించి విశ్వ విద్యాలయాలలో హిందుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపుకోవడం కాకుండా అడ్డుకోవాలని వారు సూచించారు. అమెరికాలో భారత విద్యార్థులపై ట్రంప్ దుశ్చర్యలను ఖండించాలని, భారత పౌరుల చేతులకు సంకెళ్లు వేసి అవమానపరుస్తుంటే దేశ ప్రధాని మోడీ ఎందుకు నోరు తెరవడం లేదని వారు ప్రశ్నించారు. భారత పౌరులు అవమానానికి గురికాకుండా గౌరవంగా దేశానికి తరలించే చర్యలు చేపట్టాలని మోడీని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగాని కి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# ఆదివాసీల అభివృద్దే ప్రధాన లక్ష్యం.

**కుంట రేంజ్ డిఐజీ సూరజ్ పాల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20,**మావోయిస్టు తీవ్ర ప్రభావిత ప్రాంతమైన సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో ఉన్న ఆదివాసిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందించేందుకు సిఆర్పిఎఫ్ 212 ప్రధాన పాత్ర పోసిస్తుందని సిఆర్పిఎఫ్ కుంట రేంజ్ డిఐజీ సూరజ్ పాల్ వర్మ అన్నారు. 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ అధ్వర్యంలో మారుమూల ఆదివాసీలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఆదివాసీలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. 18 ఫిబ్రవరి 2020న నక్సలైట్లతో పోరాడుతూ కదూతి గుబ్బల్ ప్రాంతంలో వీరమరణం పొందిన కన్హాయి మాంఝీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంగళగూడ, సనంపెంటా, కిస్టారం, ఆమాపెంటా, కాసారం, పటేల్పారా, బజార్పారా, పలోడీ గ్రామాల నుండి 250 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్తులకు అవసరమైన సామగ్రి, ఉదాహరణకు సారీలు, దుప్పట్లు, లుంగీలు-ధోతీలు,



చెప్పులు, వంట పాత్రలు, సోలార్ లైట్లు, నీటిని నిల్వ చేయడానికి ట్యాంకులు, వ్యవసాయ పనులకు ఉపయోగపడే ఫావడా, గొర్రి, ఖుర్పీ, దరాతి మొదలైనవి పంపిణీ చేశారు. ఆదివాసీ పిల్లల విద్యాభివృద్ధి కోసం కిస్టారాం ఆశ్రమ పాఠశాలకు టెలివిజన్ అందించడంతో పాటు, స్కూల్ యూనిఫామ్లు, బ్యాగ్లు, పుస్తకాలు, పెన్సిల్లు, పెన్లు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. క్రీడలపై ఆసక్తి ఉన్న కాసారం క్రికెట్ సంఘానికి క్రికెట్ బ్యాట్లు, బాల్లు, వాలీబాల్లు,



ఫుట్బాల్లు పంపిణీతో పాటు గ్రామస్తుల రాకపోకలకు సులభతరం చేయడానికి సైకిళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో 212 బెటాలియన్కు చెందిన సెకండ్ కమాండెంట్ గజేంద్ర బహదూర్ సింగ్, దినేష్ కుమార్, సునీల్ ఖీంచీ, నిశాంత్ సూద్, కృష్ణ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ కుమార్, డాక్టర్ నిఖిల్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ కు ఘన సన్మానం

- ఘనంగా సన్మానించిన రాఘవేంద్ర కాలనీ వాసులు
- ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్
- సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు వావిలాల సుజీవన్

**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 20:** షాద్ నగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గా భారీ మెజారిటీ ఇచ్చారు, మీ సంతోషానికి అభిమానానికి తగ్గట్టుగానే వార్డులో 11 కోట్ల రూపాయలతో పనులు పూర్తి చేసి, ఇంకా మూడు కోట్ల రూపాయల పనులను శాంక్షన్ చేయించినందుకు, ఈ ఐదు సంవత్సరాలలో వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారు నాకు ఇచ్చిన విజయానికి కొంతలో కొంతైనా రుణం తీర్చుకునే అవకాశం లభించిందని వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించి వార్డులో ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కలుగజేసినందుకు షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ వీడ్కోలు సమావేశంలో తెలియజేశారు. గత నెలలో మున్సిపాలిటీ సభ్యుల పదవి కాలం ముగియడంతో రాఘవేంద్ర కాలనీ వాసులు తమ కౌన్సిలర్ కు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయగా, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ కొందుటి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, టిఆర్ఎస్ నాయకుడు వావిలాల సుజీవన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాజీ చైర్మన్ మాజీ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లను ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి సత్కరించారు.

**మాజీ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ**

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అతి పెద్ద వార్డు రెండవ వార్డు అంటూ, రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ చాలా మొండి పట్టుదల కలిగిన మనిషి అంటూ, మున్సిపాలిటీ సమావేశాలలో కొట్లాడి మరి పనులు చేయించుకుందని ఒక వార్డు పరిధిలో 11 కోట్ల రూపాయల పనులు జరగడం మామూలు విషయం కాదని, ఇంత పెద్ద వార్డుకు మిషన్ భగీరథ నీళ్లు అందించడం చాలా గొప్ప విషయమని, 20 సంవత్సరాల కిందట తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు కేవలం బోరు మోటార్లపై ఆధారపడి నీటి సరఫరా చేసేవారమని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పుణ్యమా అని అన్ని వార్డులలో నిరంతరంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేశామని, అన్ని వార్డులలో ఎంతో గొప్పగా అభివృద్ధి పనులు చేశామని ఇంత గొప్పగా షాద్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేయడానికి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నిరంతరం వెన్నంటి ఉండి అడిగిన వెంటనే అన్ని పనులకు ప్రోత్సాహాన్ని అందించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

**మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ మాట్లాడుతూ**

వీడ్కోలు సమావేశం అనే కొత్త సాంప్రదాయానికి నాంది పలికిన న్యూ రాఘవేంద్ర కాలనీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలో సుమారు 62 బోర్లు వేయించామని, ఆ బోర్లన్నీ ఇప్పుడు నిరంతరాయంగా పనిచేస్తూ నీటి సమస్యను తీర్చుతున్నాయని, ఇంత పెద్ద రెండవ వార్డులో 11 కోట్ల రూపాయలతో పనులు జరిపించడం అంత చిన్న విషయం కాదని, ఈ విషయానికి సంబంధించి మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహను అభినందించాల్సిందే అని అన్నారు. ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలు తన కాంగ్రెస్ పార్టీలో పని చేశానని ఆ కాలంలో మొత్తం తాలూకాకు కూడా 11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరగకుండేవని, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కోట్ల రూపాయల పనులు జరగడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని అన్నారు. వీడ్కోలు సమావేశం అనే కొత్త సాంప్రదాయానికి నాంది పలికిన కాలనీ మహిళా మణులకు కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



**బిఆర్ఎస్ నాయకుడు, కాలనీ వాసుడు వావిలాల సుజీవన్ మాట్లాడుతూ**

వీడుకోలు సమావేశం సందర్భంగా ముఖ్య అతిథులుగా ఆహ్వానించి సన్మానించినందుకు కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కాలనీ వాసుడైనందుకు తనకు చాలా గర్వంగా ఉందని ఒకప్పుడు కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశామని, అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాలనీలో బోర్లు ఏర్పాటు చేసి నీటి ఎద్దడి నివారణకు నా వంతు సహకారం అందించాలని అన్నారు. ఒకప్పటి నీటి ఎద్దడి సమస్య ఇప్పుడు లేదని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ నీటి ఎద్దడి తీరిందని ప్రస్తుతము మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సంపూర్ణంగా నీరు అందుతుందని వార్డులో ఇంత గొప్పగా అభివృద్ధి పని చేసిన మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ ముదిరాజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

**మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ**

భారీ మెజార్టీతో గెలిపించి వార్డు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం తనకు కలిగించినందుకు వార్డు ప్రజలకు మరియు ముఖ్యంగా మహిళా మణులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఐదు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు పూర్తిగా కరోనా మహమ్మారి వలన కోల్పోయామని, తమ కుటుంబం పూర్తిగా కరోనా మహమ్మారి బారిన పడి కూడా వార్డులో అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తన భర్త తన వెంట ఉండి ఎంతో ప్రోత్సహించాడని, అందుచేతనే వార్డులో 11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేయగలిగానని, ముఖ్యంగా ప్రభుత్వ దవఖాన ఎదురుగా నుండి శ్రీనగర్ కాలనీ వరకు కాలనీలో అతిపెద్ద రోడ్డు వేయగలిగామని, ఇందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు, మాజీ చైర్మన్ నరేందర్ కు, మాజీ వైస్ చైర్మన్ ఎం ఎస్ నటరాజన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఐదు సంవత్సరాల కాలం పాటు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వార్డు సభ్యుల సహాయ సహకారాలు తీసుకుని ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఇంకా మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ అయినాయని ఇంకా కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, వాటిని కూడా కచ్చితంగా పూర్తి చేస్తామని అన్నారు.

వీడుకోలు సమావేశం సందర్భంగా రాఘవేంద్ర కాలనీ పెద్దలు మాట్లాడుతూ చెట్ల పావని నరసింహ కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత ఊహించిన విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి సరఫరా చేయించారని, వార్డులోని అన్ని కాలనీలో మట్టి పై నడవకుండా మొత్తం సిసి రోడ్లు వేయించారని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఎవరికి ఏ సమస్య వచ్చినా వారే ముందుంటారని, రాజకీయ లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా వార్డు సభ్యులందరితో కలిసిపోయి కలిసికట్టుగా పనులు చేస్తారని ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు వస్తే మళ్లీ మా కౌన్సిలర్ నువ్వేనమ్మ అంటూ పోటీపడి పూలదండలు వేసి శాలువాలు కప్పి మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ ముదిరాజ్ ను కాలనీ మహిళలంతా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు కాశన్న టీచర్, నాగేశ్వర్ టీచర్, రాజశేఖర్ శర్మ, డిప్యూటీ ఎమ్మార్వో నర్సింలు, రిటైర్డ్ కానిస్టేబుల్ గురుప్రసాద్, జర్నలిస్టు మహేష్ బైరమోని, గుడ్డు యాదవ్, సల్ల మహేష్, బుచ్చిబాబు, ఎండి ఖాన్, శ్రీనివాస్ ముదిరాజ్, సల్ల శ్రీను, రవి టీచర్, ర్యాకల కృష్ణ ముదిరాజ్, రాయల్ అజయ్, వాటర్ వెంకట్, ర్యాకల ఈశ్వర్, కుమ్మరి రాజు, మరియు కాలనీవాసులు, మహిళా మణులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు కుంగ్ ఫు కరాటే తోనే భద్రత

- కుంగ్ ఫు,కరాటే విద్యలతోనే ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసం
- ప్రతి విద్యార్థి కుంగ్ ఫు కరాటే పై ఆసక్తి పెంపొందించుకోవాలి.
- షాద్ నగర్ ఎస్సై సుశీల





**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 20:**సమాజంలో ఆయా రంగాలలో మహిళలూ ఉన్నత రంగాలలో రాణిస్తూ దేశాన్ని ఏలే స్థాయికి చేరుకున్నారు. కానీ నేటి సమాజంలో కొందరు మహిళలూ తమను తాము రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు కుంగ్ ఫు , కరాటే వంటి యుద్ధ కళలు ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా తమను తాము రక్షించుకునే నైపుణ్యాన్ని అందిస్తాయి. విపత్కర పరిస్థితులలో ధైర్యంగా వ్యవహరించి, తమను తాము రక్షించుకోవడంలో యుద్ధ విద్యాలు కీలకంగా ఉపయోగపడతాయి. ఈ కళలు శిక్షణ తీసుకోవడం ద్వారా మానసికంగా కూడా బలపడతారు. ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రతను పెంపొందించుకోవడం మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం,ఆడపిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారి స్థాయిని పెంచడానికి కూడా దోహద పడతాయి. ప్రతి తల్లితండ్రులు తమ తమ ఆడపిల్లలను కుంగ్ ఫు నేర్పించి వారిని శక్తివంతులుగా తయారయ్యేలా చూడాలి. షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో ఎంతోమంది ఈ కళను నేర్చుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పథకాలు సాధించారు. కావున మీరు కూడ నేర్చుకొని ఆత్మవిశ్వాసం తో దృడంగా ఉండాలి.

# విజయవంతంగా 650 లాబ్రోస్కోపీ నిర్వహించాం.


- న్యూ లైఫ్ హాస్పటల్ ఎండి డాక్టర్ స్వప్న గైనకాలజిస్ట్
- మీకు ఎటువంటి సమస్యలు ఉన్న 24 గంటలు అందుబాటులోనే ఉంటాం.
- ఇప్పటివరకు చేసిన సర్జరీలన్ని సక్సెస్ ఫుల్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో న్యూ లైఫ్ హాస్పిటల్ ఎండి లు డాక్టర్ శంకర్ నాయక్,డాక్టర్ స్వప్న ల ఆధ్వర్యం లో భద్రాద్రి జిల్లాలో మహిళ లకు గత సంవత్సర కాలం నుంచి నేటి వరకు సుమారు 650 లాబ్రోస్కోపీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న గైనకాలజిస్ట్ వారి సిబ్బంది తో కలిసి గురువారం విద్యానగర్ మెయిన్ రోడ్డు న్యూ లైఫ్ హాస్పిటల్ నందు కేక్ కటింగ్ చేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్య ఉన్న మా న్యూ లైఫ్ హాస్పిటల్ మీకోసం 24 గంటలు అందుబాటులో ఉంటుందని మీ అందరూ దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేసుకోవాల్సిన పని లేకుండానే మన కొత్తగూడెం లోనే అన్ని అంగులతో మా న్యూ లైఫ్ హాస్పిటల్ ఏర్పాటు చేశామని మేము ఇప్పటి వరకు చేసిన సర్జరీలలో జీరో పర్సెంట్ కూడా ఎటువంటి ప్రమాదాలు జరగలేదని వారికి తెలియజేశారు. ముఖ్యంగా మీరు మాపై పెట్టుకున్న నమ్మకము కనుక మీకు ఎటువంటి సమస్యలు మా న్యూ లైఫ్ హాస్పిటల్ ను సంప్రదించగలరని డాక్టర్ స్వప్న గైనకాలజిస్ట్ కొత్తగూడెం వారు ఈ సందర్భంగా తెలియజేసినారు.

# మండల కేంద్రంలో ఫుడ్ కోర్టు హెూటల్ ప్రారంభం.

ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 20.**
వలిగొండ పట్టణ కేంద్రంలో ఎల్లమ్మ గుడి ప్రక్కన వలిగొండ ఫుడ్ కోర్ట్ హెూటల్ ని ప్రారంభించిన భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భూక్యా నాయక్, మండల, పట్టణ అధ్యక్షులు,సత్తి రెడ్డి, కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్,మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాలనర్సింహా,మాజీ మండల అధ్యక్షులు గరిసే రవి,బత్తిని లింగయ్య, పలుసం సతీష్, సత్తిరెడ్డి,సంజీవ రెడ్డి,మైసోళ్ళయాదగిరి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, కాసుల వెంకన్న, రాములు,కొండూరు సాయి, నగేష్, ప్రశాంత్, అరుణ్,ఉదయ్,శివ,నవీన్,బాలు,చింటూ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ బీ సీ సేన నూతన కమిటీ ఎన్నిక

**అసెంబ్లీ నూతన అధ్యక్షులుగా చంద్ర శేఖర్ అప్ప ఎన్నిక..**

**రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో**

**ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**

**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 20:**షాద్ నగర్ పట్టణంలో గురువారం నాడు హెూటల్ దేవిగ్రాండ్ లో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో బీసీ సేన నూతన కమిటీ ఎన్నికల సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ హాజరై షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులుగా శేఖర్ అప్ప గారిని ఎన్నిక చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ సమాజ అభివృద్ధి, హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యత పెంపు తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. బీసీల ఐక్యతకు, సామాజిక న్యాయ సాధనకు బీసీ సేన అహర్నిశలు శ్రమిస్తోందని ఆయన అన్నారు. నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, బీసీ హక్కుల కోసం ఆగకుండా పోరాడాలని, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ యువత రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావడానికి బీసీ సేన నిరంతర పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సేన నేతలు,ప్రముఖులు అందే బాబయ్య,సత్యం,లక్ష్మణ్, రాజు ఆర్.ఎం.పి సంఘం ప్రెసిడెంట్, చందూలాల్, ఎస్ శంకరయ్య,జగదీష్ గౌడ్,మల్లేష్ గౌడ్,శివ కుమార్ ముదిరాజ్, ఎం రవి, రాఘవేంద్ర, రమేష్, వరప్రసాద్,చందు,సత్యం, హరీష్ కుమార్, నరేష్, రమేష్,సాయి కుమార్,కాట్న రాజేష్ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..



# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం




**సి కె న్యూస్ ప్రతినిధి:**స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులను ఉచితాసనం మీద కూర్చోబెట్టి వారి కాళ్లు కడిగి, వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. విద్యార్థులు చిన్న చిన్న బహుమతులు తెచ్చి వారి అమ్మానాన్నలకి ఇవ్వడం జరిగింది.

ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, ఇప్పుడు చిన్న కుటుంబాలు ఏర్పడ్డాయని, ఉరుకుల పరుగుల జీవితంలో మానవతా విలువలు, కుటుంబ అనుబంధాలు తగ్గిపోతున్నాయని తల్లిదండ్రుల పట్ల విద్యార్థులు పూజనీయ భావం కలిగి ఉండాలని విద్యార్థులకు తల్లిదండ్రుల విలువలు తెలియాలని ఇటువంటి ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఊహించిన దాని కంటే ఊహించని విధంగా తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం తమకు సంతోషంగా ఉందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ ప్రిన్సిపాల్ నివేదిత , డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలను సందర్శించిన డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్, సెక్రెటరీ జిఎం ఎడ్యుకేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 20,** మణుగూరు ఏరియా పివి కాలనీలో గల సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలను సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు గురువారం సందర్శించారు ఈ సందర్భంగా సెక్రటరీ విద్యార్థులతో మాట్లాడుతూ 22-2- 25న ఓల్డ్ థింకింగ్ డే ను పురస్కరించుకొని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు పొందే వరకు మీకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు స్కౌట్స్ ఉద్యమం గురించి దాని వల్ల పొందే ఉపయోగాలు వరల్డ్ థింకింగ్ డే యొక్క ప్రత్యేకతను పిల్లలకు వివరించారు. 8,9 ,10 విద్యార్థులతో మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా చదువుకోవడాని కి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు విద్యార్థులను ఉద్దేశించి విద్యను బట్టి పట్టి మార్కుల కోసం కాదు విజ్ఞానం కోసం చదవాలని రాబోయే పరీక్షలో ఏ విధంగా జవాబులు రాయాలో ఎలా గుర్తుపెట్టు కోవాలో కొన్ని టిప్స్ వివరించడం జరిగింది. సైన్స్ పాఠాలు చదవడంతో పాటు వాటి మూలాలు తెలుసుకోవాలని ఉదయం తెల్లవారుజామున చదవాలని రిలాక్స్ అవుతూ చదవాలని చక్కని ఉదాహరణలతో వివరించి విద్యార్థులను మోటివేట్ చేయడం జరిగింది జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కావలసిన విలువలు కృషి గురించి వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ఇన్చార్జి హెచ్ఎం ఆర్ కళ్యాణి సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ బాబు తరగతి ఉపాధ్యాయులు బి లలిత మరియు విద్యార్థులు చలపతిరాజు ని సన్మానించారు.

## గొల్లపల్లి గ్రామంలో ఘనంగా గ్రామదేవతలకు బోనాల వేడుకలు.

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో. శ్రీ శ్రీ ముత్యాలమ్మ నా బీసీల, కట్ట మైసమ్మ బోనాల మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు.

బొడ్రాయి నాభి శిలకు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారు.

గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు..

వచ్చిన మండల నాయకులు భీమ్లా నాయక్ గరిస రవి బద్దం సంజీవరెడ్డి పలుసం సతీష్ గౌడ్ కసుల వెంకన్న చెరుకు శివయ్య గౌడ్ ను శాలువాతో సన్మానం చేసినారు.

ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామ ప్రజలు చాలా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పినారు.

ఈ పండుగ వేడుకల్లో మాజీ సర్పంచులు జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ దైవదినం. పొడిచెర్ల మల్లేశం, కోతల యాదయ్య, మైలారం అంజయ్య మంగళవారం వెంకటరెడ్డి గంగపురం సతీష్ గౌడ్ హరి శంకర్ గౌడ్ చిన్నంశెట్టి మధు గూడూరు శ్రీధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం రాంబాబు, గంగపురం వెంకటేష్, సురవి సురేష్ ప్రవీణ్ బాలరాజు నరేష్ రాంబాబు శ్రీకాంత్ గిరిబాబు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నాభి శిల బొడ్రాయి ప్రతిష్టాపన.

పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో. శ్రీ శ్రీ ముత్యాలమ్మ నా బీసీల, కట్ట మైసమ్మ బోనాల మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు.

బొడ్రాయి నాభి శిలకు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారు.

గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు..

వచ్చిన మండల నాయకులు భీమ్లా నాయక్ గరిస రవి బద్దం సంజీవరెడ్డి పలుసం సతీష్ గౌడ్ కసుల వెంకన్న చెరుకు శివయ్య గౌడ్ ను శాలువాతో సన్మానం చేసినారు.

ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామ ప్రజలు చాలా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పినారు.

ఈ పండుగ వేడుకల్లో మాజీ సర్పంచులు జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ దైవదినం. పొడిచెర్ల మల్లేశం, కోతల యాదయ్య, మైలారం అంజయ్య మంగళవారం వెంకటరెడ్డి గంగపురం సతీష్ గౌడ్ హరి శంకర్ గౌడ్ చిన్నంశెట్టి మధు గూడూరు శ్రీధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం రాంబాబు, గంగపురం వెంకటేష్, సురవి సురేష్ ప్రవీణ్ బాలరాజు నరేష్ రాంబాబు శ్రీకాంత్ గిరిబాబు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నరాల సత్యనారాయణ కి మాతృ వియోగం...

**టీఆర్ఎస్ (డి ) పార్టీరాష్ట్ర అధ్యక్షులు, నరాల సత్యనారాయణ తల్లి నరాల లక్ష్మి స్వర్గస్తులైనారు**

**సికే న్యూస్ ప్రతినిధి కొత్తగూడెం:**

నరాల సత్యనారాయణ తల్లిగారైన నరాల లక్ష్మి సోమవారం 10:30 గంటలకు స్వర్గస్తులైనారు.

నరాల సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా, సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ గా, నరాల సేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్గా కొనసాగుతున్నారు

నరాల సత్యనారాయణ మాతృమూర్తి నరాల లక్ష్మి కల్లూరు మండలం పా యపూర్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా జీవిస్తున్నారు

నరాల లక్ష్మి తన కుమారులైన నరాల సత్యనారాయణని, నరాల సైదులు ని ఉన్నత చదువులు చదివించి భవిష్యత్తులో మంచి స్థితికి తీసుకొని వచ్చినారు

వ్యవసాయ రంగంలో కష్టపడుతూ మహిళా రైతుగా కీర్తి ప్రతిష్టల అర్జించినారు. నరాల లక్ష్మి కి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో చిన్న కుమారుడైన నరాల సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు

తన మాతృమూర్తి నరాల లక్ష్మి చిన్నతనము నుంచి వ్యవసాయ రంగంలో కష్టపడుతూ నలుగురు బిడ్డలను పెంచి వారిని ఒక ఉన్నత స్థితికి తీసుకొచ్చిన మహిళా రైతుగా కీర్తి ప్రతిష్టల అర్జించినారు దనరాల సత్యనారాయణ మాతృమూర్తి నరాల లక్ష్మీ పేరిట ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 17వ తారీఖున నరాల సేవా చారిటబుల్ ట్రస్ట్ తరపున వస్త్ర దానం, అన్నదానం చేయడం జరుగుతుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు



# ప్రజల భవిష్యత్, రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణ బాధ్యతను చంద్రబాబు తన భుజస్కంధాలపై వేసుకున్నారు : మాజీమంత్రి ప్రత్తిపాటి

ఆయన కష్టానికి తగిన చేయూతగా, కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ మెజారిటీ కట్టబెట్టడమే మనందరి బాధ్యత.





**చిలకలూరిపేట: ఫిబ్రవరి 20 సీ కే న్యూస్** పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సమయం దగ్గర పడటంతో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కూటమిఅభ్యర్థి ఆలపాటికి మద్దతుగా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం ఆయన పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు.. ఇతర సిబ్బందిని కలిసి కూటమి ప్రభుత్వ 8 నెలల పాలనా విజయాలు వివరించి వారి ఓట్లు అడిగారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో అవసరమని, గత పాలకుల విచ్చలవిడితనం.. విధ్వంసపాలనతో అంధకారంగా మారిన ప్రజల భవిష్యత్ ను, రాష్ట్ర ప్రగతిని పునర్నిర్మించే బాధ్యతను చంద్రబాబు తన భుజస్కంధాలపై వేసుకున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. అటువంటి వ్యక్తి కష్టం, శ్రమకు తగిన చేయూత అందించడం రాష్ట్ర పౌరులుగా మన బాధ్యతని మాజీమంత్రి అభిప్రాయపడ్డారు. కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ మెజారిటీ కట్టబెట్టి ఆ భాధ్యతను నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. ఇల్లు అయినా, రాష్ట్రమైనా సరైన వ్యక్తి చేతిలో ఉంటేనే బాగుపడుతుందనే సత్యం ప్రజలకు తెలియంది కాదన్నారు. %ఖ్రా=ఖవీ% స్కూల్, సాయి వికాస్, భాష్యం, మోడ్రన్ పబ్లిక్ స్కూల్ మరియు నారాయణ స్కూళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు భారీ విజయం కట్టబెట్టాలని పట్టభద్రుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జనసేనా ఇంచార్జి తోట రాజా రమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, నరసింహారావు మాస్టర్, టీడీపీ, జనసేనా, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కి మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించండి : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.







**ఫిబ్రవరి 20, గురువారం,పోలవరం,సీ కే న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞానులైన గ్రాడ్యుయేట్లు కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం కి మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. పోలవరం నియోజకవర్గం లోని జీలుగుమిల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నియోజకవర్గ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పుచ్చ విజయకుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 9 నెలలలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు .ఈ నేపథ్యంలో ఈనెల 27న జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కి గ్రాడ్యుయేట్లు మద్దతు పలికి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్సీ అబ్జర్వర్ పుచ్చ విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి నాయకులు కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పోలవరం నియోజకవర్గ పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోపే తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని. గత ఐదు సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వ పాలకులు నిరుద్యోగులకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని మన ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని నియోజకవర్గ కూటమి పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు ఎలా అయితే కష్టపడ్డారో అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం మనందరం కష్టపడి వేదిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనువాసులు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రవి, మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము,టిడిపి ప్రెసిడెంట్ సాయి, పోలవరం పరిశీలకులు వెంకట నారాయణ,సీనియర్ నాయకులు కూర వెంకటేశ్వరావు ,రాజు,ఎంపీటీసీ శ్రీను,మాజీ ఎంపిటిసి చిర్రి వెంకటేశ్వరరావు,మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాశివరాత్రికి విద్యుత్ దీపాల సొబగులు...





**ప్రత్యేక ఎల్ఈడి దీపాలు..**

**పూల మొక్కల స్థానంలో ఈత చెట్లు....**

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 సీ కే న్యూస్** శ్రీకాళహస్తి క్షేత్రంలో శుక్రవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. గతంలో కన్నా విభిన్నంగా ఉత్సవాలు నిర్వహించాలని ఆయన ఆలోచన. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే విద్యుత్ దీపాలు (సీరియల్ సెట్) కాకుండా ప్రత్యేక దీపాలంకరణ చేయించారు. ఆలయం వెలుపల కూడా సీరియల్ సెట్లు లేకుండా ఎల్ఈడి లైట్లు అమర్చారు. గోపురాలకు కూడా విద్యుత్ దీపాలను వేస్తున్నారు. పూల అలంకరణ ప్రారంభమైంది. వివిధ రకాల పూలతో కార్మికులు వివిధ ఆకృతులు తయారు చేస్తున్నారు. సన్నిధి వీధిలో 40 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టారు. మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేయనున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల బస కోసం గాలిగోపురం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని చదును చేయించి పందిరి ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్య ప్రసాద్, హోమ్ మంత్రి అనిత సమీక్ష సమావేశాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తి కావాలని భావించినా పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి...

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# నివేదికలే కానీ.. అమలు ఎక్కడ

విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది. ఒకవైపు పిల్లలకు పరీక్షల టెన్షన్ పెరుగుతుంటే, మరోవైపు వారి తల్లిదండ్రులలో మాత్రం టెన్షన్ రెండింతలవుతుంది. పిల్లల పరీక్షలతో పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యేకించి ప్రయివేట్ పాఠశాలల్లో చెల్లించాల్సిన ఫీజులపై ఆందోళనతో పేరెంట్స్ ఇప్పటి నుండే సతమతమవుతున్నారు. ఈ టెన్షన్లు ఏటా షరామామూలే అయినా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్ర ణ కోసం ముందడుగు వేస్తుండడంతో పేరెంట్స్ కొంత ఆశాదృక్పథంతో ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అడ్డూ అదుపు లేని ఫీజుల కట్టడి కోసం విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను చట్టం రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందనే వార్తలు కాస్త ఊరట కలిగిస్తున్నాయి. విజ్ఞానం, విలువల కంటే మార్కులకే ప్రాధాన్యితిస్తున్న ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రయివేట్ స్కూళ్లకు ఆదరణ పెరి గింది. తమ కంటే తమ పిల్లల భవిష్యత్ మరింత మెరుగ్గా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులు, వారికి తామిచ్చే ప్రధానమైన ఆస్తి మంచిగా చదివించడమే అనే భావనతో ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొ ని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 11,500 ప్రయివేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ కోసం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025' పేరిట జనవరి 24న పలు సిఫా ర్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ బిల్లును చట్టం చేయాలని ప్ర భుత్వ వర్గాలు యోచిస్తున్నట్టు వార్తలు రావడం స్వాగతించాల్సిన పరిణామం.మౌలిక వసతులు లేమితో ఇరుకైన భ వనాల్లో, క్రీడా ప్రాంగణాలు లేకుండా తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థుల తో బోధన సాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యవస వ్యాపార వస్తువుగా మారిన నేపథ్యంలో ఈ కమిషన్ అనేక సూచనలు చేసింది. పే స్కూల్స్, టెక్నో స్కూల్స్, ఇంటర్నేషనల్, ఈ-టెక్నో, ఒలంపియాడ్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలను కట్టడి చేయడానికి విద్యా కమిషన్ క్షేత్రస్థాయిలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలతో, పేరెంట్స్ కమిటీలతో, విద్యావేత్తలతో, నిపుణులతో చర్చించడమే కాక, ఇతర రాష్ట్రాల్లోని విధి విధానాలను కూడా పరిశీలించి ప్రభుత్వానికి విలువైన సూచనలను అందించింది. రాష్ట్రంలోని ప్ర యివేట్ విద్యాసంస్థలు వాటి స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుండి రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఈ కమిటీ దృష్టికి వచ్చింది. గతంలో ఫీజుల ని యంత్రణ కోసం ప్రభుత్వం జీవో జారీ చేసి నా న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోవడంతో ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, గతం లో తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్ర యివేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతు న్నా పర్యవేక్షణ కరువైందని, విద్యా కమిటీని బంధనలను విద్యా సంస్థలు అటకెక్కించినా అడిగే నాథుడే లేరని గుర్తించిన కమి షన్ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసింది.తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల ని యంత్రణకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒక రెగ్యులేటరీ కమిషన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రధానమై న సిఫార్సు చేసింది. రాష్ట్ర స్థాయి కమిషన్ చైర్మన్‌గా సుప్రీం కోర్టు/హై కోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చెప్పింది. పాఠశాల యాజమా న్యాల ప్రతినిధులను, రిటైర్డ్ ప్రొఫెసర్లను, విద్యావేత్తలను, విద్యా శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉన్నతాధికారిని, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్‌ను సభ్యులుగా నియమించా లి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని పాఠ శాలల ఫీజులను స్టేట్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్, మిగత జిల్లాల్లో ఫీజుల ఖరారు కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎఫ్ఆర్‌సీ ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కమిషన్ చెప్పింది.ప్రయివేట్ పాఠశాలలను 5 కేటగిరీలు గా విభజించి, వాటికి వేర్వేరు ఫీజులు ఖ రారు చేయాలని కమిషన్ సూచించింది. ఆయా పాఠశాలలకు ఉన్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హా ళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారం గా కేటగిరీలు, ఫీజులు నిర్ధారించాలని కమిషన్ పేర్కొంది. ఖరారు చేసిన ఫీజుల వివ రాలను పాఠశాల వెబ్‌సైట్లలో పెట్టి అంతే తీసుకోవాలి.మేనేజ్‌మెంట్లు అడ్మిషన్ ఫీజులు వసూలు చేయకుండా, ట్యూషన్ ఫీజును మాత్రమే తీసుకోవాలని కీలకమై న సిఫార్సు చేసింది. ఎప్పటికప్పుడు ఫీజులకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా బహిర్గతం చేయాలని కమిషన్ కీలక సూచన చేసింది.నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూ లు చేసే విద్యా సంస్థలపై వెంటనే విచారణ జరిపి మొదటిసారి రూ.లక్ష జరిమానా వి ధించాలి. రెండోసారి ఆ సంస్థ నుండి అదే తప్పిదం పునరావృతమైతే రూ.2 లక్షలు, మూడోసారి రూ.5 లక్షల జరిమానా వే యాలి. అయినా మార్పు రాకపోతే ఆ పా ఠశాల అనుమతులను రద్దు చేయాలనే క ఠినమైన సిఫార్సులను కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పాఠశాలలో ఉండే గ్రం థాలయం, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌ కర్యాలతో పాటు టీచర్ల విద్యార్హతలు, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాల నిర్వహణకు అయ్యే ఖర్చుల ఆ ధారంగా ఫీజులు ఉండాలని కమిషన్ స్ప ష్టం చేసింది. అధికంగా ఫీజులు వసూలు చేసే అంశమే కాకుండా విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఉపాధ్యాయుల సా మర్థ్యం పెంపు, పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టడం, విద్యా హక్కు చట్టం అమలు వంటి అధికారాలను కూడా కమిటీలకు ఇవ్వాలని కమిషన్ సూచించింది.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రా ల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రయివేట్ పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడంతో ఫీజులపై కట్టడి లేకుండా పో యింది. ఉదాహరణకు దేశంలోని ఒక ప్ర ముఖ విద్యా సంస్థ ఉత్తరాది రాష్ట్రాల్లో వ సూలు చేసే ఫీజుల కంటే, హైదరాబాద్‌లోని తమ ఫ్రాంచైజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తోంది. పిల్లల అడ్మిషన్ల కోసం ప్రయివేట్ స్కూళ్లకు వెళ్తే తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఇబ్బందులు పె ట్టే పద్ధతికి స్వస్తి పలకాలి. ఇప్పటికే అధిక ఫీజుల నియంత్రణతో పాటు విద్యాసంస్థ ల్లో సంస్కరణల కోసం మధ్యప్రదేశ్, గుజ రాత్ ప్రభుత్వాలు చేసిన చట్టాలు సత్ఫలితాలిస్తుండడంతో వాటిని కూడా పరిగణ లోకి తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి, సంస్కరణల కోసం 2024 జులైలో మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీ తక్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి పలు చర్యలు చేపట్టింది.అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్య కార్పొరేటర్ల చేతిలో ఒక వ్యాపార వస్తువుగా మారిపోవడం దురదృష్టకరం. ప్ర స్తుత పరిస్థితుల్లో చదువును కొనలేక, చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద, మ ధ్య తరగతి వర్గాలకు ఉపశమనం కలిగించేలా ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల ని యంత్రణకు, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం రాష్ట్రంలో ప్రత్యేక చట్టం చేయా ల్సిన ఆవశ్యకత ఉంది. విద్యా కమిషన్ నివేదికపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి రా బోయే విద్యా సంవత్సరం ఆరంభం నాటి కే ఒక చట్టాన్ని తయారుచేస్తే ప్రయివేట్ పాఠశాలల దాష్టీకాల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విముక్తులవుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే విద్యా శాఖ కూడా ఉండడంతో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కట్టడికి, విద్యా వ్యవ స్థలో సంస్కరణలకు ఆయన ప్రత్యేక చొర వ తీసుకొని చట్టం రూపొందించి వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆశతో ఎదురు చూస్తున్నా

# ఈ ఆహార పదార్థాలతో ఆరోగ్యం.. గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ

## జీఐ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలతో ఆరోగ్య ఫలితాలు

## వీటిని తీసుకోవడం వల్ల మధుమేహం, అనారోగ్యం నుంచి రక్షణ

## చిక్కుడు జాతి, క్వినోవా, నట్స్, బ్లూబెర్రీ, యుగర్ట్ మంచి ఎంపిక

గ్లైసిమిక్ ఇండెక్స్ ను (జీఐ) ఫుడ్ రేటింగ్ సిస్టమ్ గా చెబుతారు. ఆహార పదార్థాల్లో ఉండే కార్బోహైడ్రేట్స్ పరిమాణం ఆధారంగా వాటికి జీఐ రేటింగ్ ఇస్తారు. పదార్థాన్ని తీసుకున్న తర్వాత అందులోని కార్బోహైడ్రేట్స్ రక్తంలో గ్లూకోజ్ ను ఎంత మేర పెంచుతాయనేది దీని ఆధారంగా తెలుసుకోవచ్చు. అధిక గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న పదార్థాలను తిన్నప్పుడు.. అధిక పరిమాణంలో గ్లూకోజ్ వేగంగా రక్తంలోకి విడుదల అవుతుంది. ఇలాంటి ఆహార పదార్థాలతో బ్లడ్ షుగర్ (డయాబెటిస్) ముప్పు ఏర్పడుతుంది. అంతేకాదు, మరెన్నో అనారోగ్యాలకు కూడా దారితీస్తుంది. తక్కువ జీఐ ఉన్నవి తీసుకోవడం వల్ల గ్లూకోజ్ రక్తంలోకి నిదానంగా విడుదల అవుతుంది. దీంతో శక్తి స్థిరంగా ఉంటుంది. బరువు పెరగరు. తక్కువ జీఐ ఉన్న పదార్థాలను తీసుకోవడం వల్ల మధుమేహం నుంచి రక్షణ కల్పించుకోవచ్చు.



- అన్నింటిలోకి క్వినోవా మంచి ఎంపిక అవుతుంది. ఇది కూడా మన బియ్యం, గోధుమ మాదిరి ఒక రకమైన ధాన్యం. అతి తక్కువ జీఐ ఉంటుంది. పైగా కావాల్సిన కనీస పోషకాలు లభిస్తాయి. బరువు, మధుమేహం పెరగకూడదని భావించే వారు దీన్ని రోజువారీ తీసుకోవచ్చు.
- చిక్కుడు జాతి గింజ ధాన్యాలు కూడా మంచి ఎంపిక అవుతాయి. పెసలు, రాజ్మా, బొబ్బర్లు, సోయా తదితర వాటిల్లో జీఐ చాలా తక్కువ. ఫైబర్ చాలా ఎక్కువ. శక్తి క్రమంగా విడుదల కావడంతోపాటు, విటమిన్లు, పోషకాలు వీటి నుంచి లభిస్తాయి.
- ఇక ఆకుకూరలు కూడా జీఐ తక్కువగా ఉన్నవే. పాలకూర, కాలే, బచ్చలి కూరను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో మంచి పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.
- నట్స్, సీడ్స్ ను కూడా తీసుకోవ చ్చు. బాదం గింజలు, వాల్ నట్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్ లో పోషకాలు పుష్కలం గా ఉంటాయి. పీచు, ప్రొటీన్ లభిస్తాయి.
- స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ కొంచెం ఖరీదైనవి. కానీ ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే వీటిని కూడా తరచూ తీసుకోవడం మంచిది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు, పీచు దండిగా ఉంటాయి. బ్లూబెర్రీ దీర్ఘారోగ్యానికి మంచి ఆహారమని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి.
- పెరుగు, యుగర్ట్ ప్రాసెస్ వేరు. కనుక యుగర్ట్ తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు. ఇందులో ప్రొటీన్ దండిగా ఉంటుంది. సాధారణ పెరుగుతో పోలిస్తే యుగర్ట్ లో జీఐ తక్కువ. ప్రోబయోటిక్స్ పుష్కలంగా లభిస్తుంది.
- చిలగడదుంపని చాలా మంది ఇష్టపడతారు. మన దగ్గర కాల్చుకుని లేదా ఉడకబెట్టుకొని తింటారు. సాంబారులో వేసుకుని తీసుకుంటారు. వీటితో పీచు, విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. వీటికి తోడు ముడి ధాన్యాలు, అవకాడోలోనూ జీఐ తక్కువ. స్కిన్ లెస్ చికెన్, టర్కీ, చేపలు, టోఫులోనూ ప్రొటీన్ ఉంటుంది. పైగా జీఐ తక్కువ.



# కొండెక్కిన చికెన్ ధర..

## రేటు ఎప్పుడు తగ్గుతుందనే ప్రశ్నకు చికెన్ వ్యాపారుల సమాధానం ఇదే!

## ఆదివారం కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ. 290 - 310

## ఎండలతో కోళ్లు చనిపోతున్నాయన్న వ్యాపారులు

## పూర్తి స్థాయిలో వర్షాలు పడితే ధరలు సాధారణ స్థాయికి చేరుకుంటాయని వివరణ

**హైదరాబాద్ లో చికెన్ ధరలు మండిపోతున్నాయి. వారం క్రితం స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 240 నుంచి 260 మధ్యలో ఉండగా... లైవ్ కోడి రూ. 140 నుంచి 160 మధ్య ఉండేది. ఈ ఆదివారం కేజీ ధర ఏకంగా రూ. 100 నుంచి 120 వరకు పెరిగింది. స్కిన్ లెస్ చికెన్ హెూల్ సేల్ లో కిలో రూ. 290 నుంచి రూ. 310 వరకు అమ్మారు. రీటెయిల్ లో రూ. 320 నుంచి 340 వరకు కూడా విక్రయించారు. నాటుకోడి ధర కిలో రూ. 380 నుంచి 400 వరకు ఉంది.ఈ ధరలతో సామాన్యుడు షాక్ కు గురయ్యాడు. విపరీతంగా పెరిగిన ధరలతో చికెన్ అమ్మకాలు కూడా 40 శాతం వరకు పడిపోయినట్టు తెలుస్తోంది. మరోవైపు పెరిగిన ధరలపై చికెన్ వ్యాపారులు స్పందిస్తూ... పెరిగిన ఎండలతో కోళ్లు చనిపోతున్నాయని, కోళ్ల కొరత ఏర్పడటంతో ధరలు పెరిగాయని చెపుతున్నారు. మరో నాలుగు, ఐదు రోజుల వరకు ధరలు తగ్గకపోవచ్చని... వర్షాలు పూర్తి స్థాయిలో పడితే ధరలు సాధారణ స్థాయికి చేరుకుంటాయని తెలిపారు.**

## అటుకుల ఉప్మా..

# ఆరోగ్యానికి సూపర్ రెసిపీ

అటుకలతో చేసిన ఉప్మా (పోహ) రుచిలోనే కాదు, పోషకాల్లోనూ మేటి అని చెబుతున్నారు ఫోర్టిస్ హాస్పిటల్ చీఫ్ డైటీషియన్ రుచికా జైన్. బ్రేక్ ఫాస్ట్ కింద అటుకుల ఉప్మాను తీసుకుంటూ ఉంటారు. దీనివల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో జైన్ వివరించారు.



అటుకుల ఉప్మాని తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. విటమిన్ బీ లోపం కూడా భర్తీ అవుతుంది. ఇందులో లాక్టోజ్ ఉండదు. గ్లూటెన్ కూడా ఉండదు. ఫ్యాట్ కూడా పెద్దగా ఉండదు. పొట్టపై భారం పడదు. తేలిగ్గా అరుగుతుంది. టైఫాయిడ్, హెపటైటిస్, ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ సమస్యలతో బాధపడుతున్న వారికి సైతం పోహాను సూచిస్తామని జైన్ వెల్లడించారు. ఇందులో 4.6 శాతం ఐరన్ ఉంటుంది. అటుకులను తయారు చేసే క్రమంలో మెషిన్ల నుంచి వెళ్లడం వల్ల ఐరన్ తోడవుతుంది. కనుక ఐరన్ లోపం ఉన్న వారికి అనుకూలమైన రెసిపీ. సాధారణంగా మన శరీరం ఐరన్ ను తగినంత గ్రహించాలంటే విటమిన్ సీని కూడా ఉండాలి. కనుక అటుకుల ఉప్మాలో నిమ్మరసం కలుపుకోవాలి. దీంతో అటుకుల్లో ఉన్న ఐరన్ మన శరీరానికి పూర్తిగా అందుతుంది. అటుకుల్లో 70 శాతం కార్బోహైడ్రేట్లు ఉంటాయి కనుక తక్షణమే శక్తి లభిస్తుంది. అటుకుల్లో ప్రోబయాటిక్ కూడా ఉంటుంది.

ఇక అటుకుల ఉప్మాలో వేసే పల్లీలు, కరివేపాకు, ఉల్లిగడ్డ అన్నీ కూడా ఆరోగ్యానికి మంచి చేసేవే.

# పెళ్లిలో నో- ఫోన్ పాలసీపై ఓపెనైన రకుల్



స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ ప్రముఖ హిందీ నిర్మాత -నటుడు జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. గోవాలో ఈ జంట వివాహం 2024లో జరిగింది. వ్యక్తిగత, రిలేషన్ షిప్ వ్యవహారంపై ఎప్పుడూ గోప్యత పాటించే రకుల్, తన వివాహం గురించిన అత్యంత మధురమైన జ్ఞాపకాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఓపెన్ గా మాట్లాడారు.తమ పెళ్లి ఎలాంటి హడావుడి లేకుండా గోప్యంగా జరిగిందని రకుల్ అన్నారు. మేం ప్రతిసారీ పెళ్లి సింపుల్ గా జరగాలని అనుకున్నాం. మాకు సౌకర్యం ఇష్టం.. కానీ మేం అతిగా విలాసాన్ని కోరుకోలేదు. ఈ క్షణాన్ని విలువైనదిగా భావిస్తాం. అందంగా నవ్వడాన్ని ఫీలవుతాం. మేం మా పెళ్లిని ఆస్వాధించాలను కున్నాం. ఇది మా జీవితంలోని బెస్ట్ ౹్రీ -డే వేడుక కావాలని కోరుకున్నాము. కాబట్టి, మేము నో ఫోన్ పాలసీని ప్లాన్ చేసాం. దానివల్ల మేము మా వివాహాన్ని ఆస్వాధించాల నుకున్నాం...

అని రకుల్ అన్నారు. నిజానికి ఫోటోలను లీక్ చేయడం ద్వారా హంగామా కావాలనుకోలేదు. మాకు మేమే మా పెళ్లి ఫోటోలు రివీల్ చేయాలనుకున్నామని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది. ఈ భామ తదుపరి %-%మేరే హస్బెండ్ కి బివి%-%లో కనిపించనుంది. ఈ చిత్రం ఫిబ్రవరి 22న విడుదల కానుంది. అర్జున్ కపూర్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించాడు.

## ప్రణీత సుభాష్ ఎలాంటి డ్రెస్ అయినా ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా చేసుకోవచ్చు



## భాగ్యశ్రీ బోర్స్ యొక్క తాజా లుక్ మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది



## పిక్‌టాక్ : తెలుగమ్మాయి ఐకానిక్ ఫోజ్



తెలుగు అమ్మాయిలకు హీరోయిన్స్‌గా అవకాశాలు రావు, తెలుగు అమ్మాయిలు సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేయడం వృధా అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. అలాంటి సమయంలో తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్‌గా మంచి అవకాశాలు దక్కించుకుంటుంది. ఇప్పటి వరకు పలువురు యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. అతి కొద్ది మంది తెలుగు అమ్మాయిలు మాత్రమే హీరోయిన్స్‌గా రాణిస్తున్న ఈ సమయంలో ముద్దుగుమ్మ ఈషా రెబ్బకి మంచి అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది.2012లో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమాలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర అయినా ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కష్టపడింది. పేరు విభిన్నంగా ఉండి, తెలుగు అమ్మాయి కాకపోయి ఉండవచ్చు అని చాలా మంది అనుకున్నారు. ఇండస్ట్రీలో ఈషా రెబ్బా అంటే ఉత్తరాది అమ్మాయి అనే అభిప్రాయం ఉంది. అలా కొన్ని ఆఫర్లు ఈ అమ్మడు దక్కించుకుని ఉంటుంది అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి టాలీవుడ్‌లో మంచి ఆఫర్లను సొంతం చేసుకున్న ఈషా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.బాలీవుడ్ ముద్దుగుమ్మలకు ఏమాత్రం తగ్గకుండా, టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌తో సమానంగా అందంగా కనిపించే ఈషా రెబ్బ సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలు ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వైట్ టీషర్ట్ బ్లూ జీన్స్‌తో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఐకానిక్ ఫోజ్ తో అందరి దృష్టి ఆకట్టుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్, ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ లైక్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి ముద్దుగుమ్మ నార్త్ అమ్మాయి అయ్యి ఉంటే కచ్చితంగా టాలీవుడ్‌లో టాప్ స్టార్స్‌తో నటించే అవకాశాలు వచ్చేవి అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌ల్లోనూ కనిపించిన ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు, సిరీస్‌ల్లో నటించాలని భావిస్తుంది. గత ఏడాది పెద్దగా గుర్తింపు తెచ్చే పాత్రలు ఏమీ దక్కించుకోలేక పోయింది. కనీసం ఈ ఏడాదిలో అయినా మంచి ఆఫర్లు వస్తాయనే నమ్మకంతో వెయిట్ చేస్తుంది. అందమైన ఈషా రెబ్బకి టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశం రాకపోవడం దారుణం అంటూ కొందరు ఆమె ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.